## దరఖాస్తుల గడువు పెంపు

లక్షెట్టిపేట, జనవరి 7: బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తుల గడువును ఈ నెల 20వ తేదీకి పొడిగించినట్లు లక్షెట్టిపేట బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లలితకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది 4వ తరగతి పూర్తి చేయబోయే విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులని తెలిపారు. మీసేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## లెక్చరర్స్ కార్యవర్గం

అధ్యక్షుడు బండి ప్రసాద్

మంచిర్యాల అర్బన్, జనవరి 7 : జిల్లా తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ జూనియర్ కళాశాలలో ఆదివారం రాష్ట్ర జనరల్ సెక్రటరీ కొప్పిశెట్టి సురేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవేందర్, రాష్ట్ర కోశాధికారి నాయిని శ్రీనివాస్ సమక్షంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బండి ప్రసాద్(జైపూర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల), ప్రధాన కార్యదర్శి దండ నాయకుల సందీప్ కుమార్(చెన్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల), కోశాధికారిగా ఈ సోమయ్య(బెల్లంపల్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల), రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మంథెన రామయ్య(మందమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల), మాడుగుల శ్రీకాంత్ శర్మ(చెన్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల), జిల్లా మహిళా కార్యదర్శిగా బీ సత్తమ్మ(కాసిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల), ఏ అనిత(మంచిర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల), జీ సరస్వతి (బెల్లంపల్లి ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా ఫసీ యుద్దీన్(మంచిర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల), వెంకట స్వామి(కాసిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల) ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న బోనాలు

వేమనపల్లి, జనవరి 7 : మండలంలో జిల్లెడలోని మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఒక్క పొద్దులతో కొత్త బియ్యం, బెల్లంతో పాయసం వండి బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామి వారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
GST 5% వర్తించును
సంప్రదించండి: 91827 77676, 91827 77679
91827 77671, 91827 77677

# చలి తీవ్రత..పంటలు జాగ్రత్త..!

బెల్లంపల్లి రూరల్, జనవరి 7: కొద్ది రోజులుగా చలి తీవ్రత పెరుగుతున్నది. రాత్రి, ఉదయం వేళల్లో చల్లని ఈదురుగాలులు వీస్తున్నాయి. జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. రానున్న మరో ఐదు రోజుల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు మరింతగా పడిపోయే ప్రమాదమున్నది. మారుతున్న వాతావరణ ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకుని బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ కోట శివకృష్ణ రైతులకు పంటల జాగ్రత్తలపై పలు సూచనలు అందించారు. చలికాలం రైతులు తీసుకునే జాగ్రత్తలే పంటలకు శ్రేయస్కరమని చెబుతున్నారు. వరి, మొక్కజొన్న, మిరప, శనగ, జొన్న, వేరుశనగ పంటల సాగులో పలు సూచనలు చేశారు.

**వరి సాగులో..**

ప్రస్తుతం నారుపోసే రైతులు ఎకరానికి సరిపడే నారుమడి ఆఖరి దుక్కిలో 500 గ్రాముల జింక్ సల్ఫేట్ వేసుకోవాలి. బాగా మాగిన పశువుల ఎరువును 400 కిలోలు, లేదా కోళ్ల ఎరువు 200 కిలోలు ఎకరానికి సరిపోయే నారుమడిలో వేసుకోవాలి. ఈ ఎరువులు వేసుకోవడం వల్ల పంట చలిని తట్టుకోవడంతో పాటు సూక్ష్మ పోషకాలైన జింక్ ఐరన్ బాగా లభ్యమవుతాయి. అదే విధంగా రాత్రి వేళల్లో నీటిని నిండుగా ఉంచి తెల్లవారుజామున తీసివేసి కొత్త నీటిని పెట్టుకోవాలి. ఒక అడుగు ఎత్తులో వెదురు కర్రలను అమర్చి దాని మీద పాలిథిన్ షీట్ లేదా టర్పాలిన్స్ సాయంత్రం వేళల్లో కప్పి ఉదయం తీసివేయాలి. ప్రస్తుత వాతావరణంలో వరినారు మళ్లలో అగ్గి తెగులు ఆశించే అవకాశాలున్నాయి. అగ్గి తెగులును గమనించినట్లయితే ట్రైసైక్లోజోల్ 0.6 గ్రాములు లేదా ఐసోప్రోథయోలిన్1.5 మిల్లీ లీటర్లు లేదా కాస్గామైసిన్ 2.5 మి.లీ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. వరి నారులో జింక్ దాతులోప లక్షణాలు గమనించినట్లయితే 2 గ్రాముల సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**మొక్కజొన్నలో..**

ప్రస్తుతమున్న వాతావరణంలో వరి మాగాణుల్లో వేసిన మొక్కజొన్న పంటల్లో భాస్వరం లోప లక్షణాలుంటే ఆకులు ఊదా రంగులోకి మారుతాయి. వీటి నివారణకు 10 గ్రాముల 19:19:19 లేదా డీఏపీని లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. అధికంగా కత్తెర పురుగు సోకే అవకాశాలు కూడా ఉండడంతో దీని నివారణకు 0.3 మి.లీ క్లోరాంతనిప్రోల్ లేదా 0.5 మి.లీ స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి సుడిలో పడే విధంగా పిచికారీ చేయాలి.

**మిరపలో..**

మిరపలో తామర పురుగు ఆశించే అవకాశం ఉన్నందున దీని నివారణ కోసం ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా పిప్రోనిల్ 2 మి.లీ లేదా డైమిథోయేట్ 2 మి.లీ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. మిరపకు

- రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి
- కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ కోట శివకృష్ణ

కేవీకే కో-ఆర్డినేటర్ డాక్టర్ కోట శివకృష్ణ

కాయకుళ్లు తెగులు కూడా ఆశించే అవకాశం ఉన్నందున ఎక్కడైనా దీన్ని గమనిస్తే కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు లేదా మాంకోజేబ్ లేదా 1మి.లీ పోర్బికోనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**శనగ, జొన్నలో..**

శనగ పంటలో శనగపచ్చ పురుగు ఆశించే ప్రమాదం ఉంది. శనగపచ్చ పురుగు నివారణకు 1.5 గ్రాముల ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. జొన్న పంటలో పెనుబంక పురుగు గమనించినట్లయితే 2.మి.లీ మిథైల్ డెమాటాన్ లేదా డైమిథోయేట్ లీటరు నీటితో కలిపి పిచికారీ చేయాలి.

**వేరు శనగలో..**

వేరుశనగ పంటలో పొగాకు లద్దె పురుగు సోకేందుకు అవకాశం ఉన్నందున ముందుగా ఎక్కడైనా చిన్న చిన్న పురుగులున్నట్లు గమనిస్తే 5 శాతం వేప కషాయం లేదా 5 మి.లీ వేప నూనె(అజాడిరెక్టిన్) లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పంటలో లార్వా ఎదిగినట్లయితే 200 మి.లీ నోవల్యూరాన్ లేదా 40 మి.లీ ఫ్లూబెండమైన్ ఎకరానికి సరిపోయేలా 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి. తిక్క ఆకుమచ్చ తెగులు గమనిస్తే 2 గ్రాముల క్లోరోథాలోనిల్ లేదా 1 గ్రాము టెబ్యుకొనజోల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. మొదలు కుళ్లు తెగులు గమనిస్తే 2 గ్రాముల కార్బన్‌డిజం, మాంకోజెబ్ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

## అలరించిన ఆధ్యాత్మిక కవిసమ్మేళనం

కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు

మంచిర్యాల ఏసీసీ, జనవరి 7 : మంచిర్యాలలోని సరస్వతీ శిశుమందిర్‌లో ఆదివారం సంగీత సాహిత్య సుధావాహిని సంస్థ నేతృత్వంలో నిర్వహించిన శ్రీమద్భగవద్గీత ఆధ్యాత్మిక కవి సమ్మేళనం ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి డా.దాసరి శ్రీనాథ్ గౌడ్ సభ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా రాష్ట్ర వాల్మీకి బోయ జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు గొంది వెంకట రమణ హాజరయ్యారు. ఆధ్యాత్మిక, శ్రీమద్భగవద్గీత కార్యక్రమాలు చేపట్టడం సమాజానికి అవసరమన్నారు. అనంతరం గొల్లపల్లి బ్రహ్మయ్య ఆచార్య, స్వరూపాపట్వర్ధన్, హైమావతి రత్న, జానకి, సృజన, దాసరి సుశీల, దాసరి పద్మ, దాసరి విజయ్ గౌడ్, దుర్గం రాజేశం, కొమ్మెర రాజేశ్వర్ రావు, 48 మంది స్థానిక కవులు తమ కవితాగానం వినిపించారు. సంస్థ పక్షాన కవులకు శ్రీమద్భగవద్గీత గ్రంథం కానుకగా ఇచ్చి సన్మానించారు.

## పిల్లల పార్కుపై పర్యవేక్షణ ఏది..?

- అలంకరణ బొమ్మలు ధ్వంసం
- దొంగల పాలవుతున్న సామగ్రి

పగులగొట్టిన బొమ్మలు

ధ్వంసం చేసిన ఆట పరికరాలు

పట్టణంలోని బెల్లంపల్లి బస్తీ పోచమ్మ చెరువు పిల్లల పార్కుపై మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేక అస్తవ్యస్తంగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణ ప్రగతి నిధులు రూ. 48 లక్షలతో 2022 నవంబర్ 5న పార్కును ప్రారంభించారు. నెల రోజుల నుంచి పార్కును పట్టించుకోకపోవడంతో పక్షులు, జంతువుల బొమ్మలను గుర్తు తెలియని వ్యక్తులు విరగ్గొట్టి ఇనుమును దొంగలించుకుపోతున్నారు. పిల్లలు ఆడుకునే ఆటసామగ్రిని కూడా ఇనుము కోసం ధ్వంసం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పట్టించుకుని పార్కులో వస్తువులను సంరక్షించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

-బెల్లంపల్లి, జనవరి 7

## వాడవాడలా శ్రీరాముడి అక్షింతల పంపిణీ

జగన్నాథాలయం వద్ద రాముని అక్షింతలతో భక్తులు

చెన్నూర్ టౌన్, జనవరి 7 : అయోధ్య శ్రీరాముడి అక్షింతలను చెన్నూర్‌లో వాడవాడలా పంపిణీ చేస్తున్నారు. పట్టణంలోని కొత్తగూడెం కాలనీ, జెండా వాడ, కాపువాడల్లో అక్షింతలను పంపిణీ చేశారు. మేళ తాళాలు, మహిళలు మంగళహారతులు, భక్తులు భక్తి పాటలతో స్థానిక జగన్నాథ ఆలయం వద్దకు శోభాయాత్రగా వెళ్లారు. అక్కడ ఆలయ ప్రధానార్చకుడు మోహనాచారి ప్రత్యేక పూజలు చేసి అక్షింతలను అందించారు. నిర్వాహకులు, పెద్ద సంఖ్యలో భక్తులు ఊరేగింపుగా ఆయా వాడలకు బయలుదేరారు.

**చెన్నూర్ రూరల్, జనవరి 7:** మండలంలో అంగ్రాజ్‌పల్లి, నాగాపూర్, ఓత్కులపల్లిలోని పలు ఆలయాల్లో అక్షింతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో అక్షింతలను ప్రతి ఇంటికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అన్నల మానస, మాడ సుమలత, బుర్ర రాకేశ్ గౌడ్, ఉప సర్పంచ్ నస్కూరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చెవ్వ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్ రూరల్ : అంగ్రాజ్‌పల్లిలో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

## వైభవంగా మాంతమ్మ బోనాలు

బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

కన్నెపల్లి, జనవరి 7 : మండలంలోని రెబ్బెనలో ఆదివారం మాంతమ్మ బోనాలను వైభవంగా నిర్వహించారు. మాంతమ్మ ఆలయానికి బోనాలతో మహిళలు ఊరేగింపుగా వచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం మాంతమ్మకు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం భక్తులతో సందడిగా మారింది.

## 27న కలెక్టరేట్‌లో ప్రత్యేక వైద్య శిబిరం

నస్పూర్, జనవరి 7 : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27న నస్పూర్‌లోని కలెక్టరేట్ కార్యాలయ భవన సమావేశ మందిరంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు తెలిపారు. శనివారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కన్జూమర్ డీ స్ప్రోర్స్ట్ రెడ్ సెల్ కమిషన్ సభ్యురాలు మాధవి శాసనకోట, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుబ్బారాయుడితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ వైద్యశిబిరం నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని, వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బందిని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రైవేట్ దవాఖానల నుంచి వైద్య నిపుణులను ఏర్పాటు చేయాలని, అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, వైద్యాధికారి ఫయాజ్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

## సిర్సాలో భారత్ వికసిత్ సంకల్పయాత్ర

కోటపల్లి, జనవరి 7 : కోటపల్లి మండలం సిర్సా గ్రామంలో ఆదివారం భారత్ వికసిత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, వాటి ప్రయోజనాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెద్దింటి పున్నం చంద్, పంచాయతీ కార్యదర్శి సరిగమల సదయ్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

తాళ్లపేటలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

దండేపల్లి, జనవరి 7: దండేపల్లి మండలంలోని తాళ్లపేటలో మండల పరిషత్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆదివారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. సీసీ రోడ్లతో గ్రామీణ ప్రజల ఇక్కట్లు తొలగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంది సతీశ్, మాజీ సర్పంచ్‌లు అడాయి కాంతారావు, లింగారావు, మాజీ ఎంపీటీసీ టీ.రాజం, నాయకులు కుందారపు చంద్రయ్య, రాజన్న, సాదిక్, సల్లు, సాగర్, మధు, రఘు, రాజు, తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ముమ్మరం

- ఈ నెల 17 లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం

సీసీసీ నస్పూర్ : డాటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

మందమర్రి : ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న కమిషనర్ రాజు

సీసీసీ నస్పూర్, జనవరి 7: రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం పేరుతో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా ప్రజల నుంచి ఈ నెల 6వ తేదీ వరకు అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ దరఖాస్తులను గ్రామాలు, మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా ఆన్‌లైన్ నమోదు చేసే ప్రక్రియను అధికారులు ముమ్మరం చేశారు. నస్పూర్ మున్సిపాలిటీలో ప్రజల నుంచి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వెల్లువెత్తాయి. మున్సిపాలిటీలో మొత్తం 76,761 జనాభా ఉండగా, సింగరేణి క్వార్టర్లను కలుపుకుని 22 వేల ఇంటి నిర్మాణాలున్నాయి. మున్సిపాలిటీలో మొత్తం 25 వార్డులున్నారు. దరఖాస్తుల స్వీకరణ కోసం మొత్తం 25 సెంటర్లను ఆయా వార్డుల పరిధిలో ఏర్పాటు చేశారు. చివరిరోజు 6వ తేదీ వరకు మున్సిపాలిటీలో మొత్తం 19,488 దరఖాస్తులు వచ్చాయి. నస్పూర్ మున్సిపాలిటీలో అత్యధికంగా 10వ వార్డు నుంచి 1262 దరఖాస్తులు రాగా, అత్యల్పంగా 25వ వార్డు నుంచి 126 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల ప్రక్రియ ముగింపు రోజు నుంచే ఆన్‌లైన్ ప్రక్రియను మొదలు పెట్టారు. ఇప్పటికే తహసీల్దార్లు, మున్సిపల్ వార్డు అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు. వార్డుల వారీగా ఆన్‌లైన్ దరఖాస్తుల డాటా ఎంట్రీ కొనసాగనుంది. ఇందుకోసం మున్సిపాలిటీలో 13 కంప్యూటర్లు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి దాదాపు రాత్రి 10 గంటల వరకు డాటా ఎంట్రీ ప్రక్రియ కొనసాగుతున్నది. ఈ నెల 17వ తేదీ వరకు ఆన్‌లైన్ నమోదును పూర్తి చేయాలని అధికారులు, సిబ్బందిని కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదేశించారు.

**మందమర్రిలో..**

మందమర్రి, జనవరి 7: మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు విద్యానగర్‌లో అత్యధికంగా 990 మంది దరఖాస్తులను సమర్పించగా 12వ వార్డు ఒకటవ జోన్ కాలనీలో అత్యల్పంగా 328 మంది దరఖాస్తు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు తెలిపారు. ఆన్‌లైన్ నమోదు చేసేందుకు 14 మంది సిబ్బందిని నియమించినట్లు ఆయన తెలిపారు.

**కోటపల్లిలో..**

కోటపల్లి, జనవరి 7 : కోటపల్లి మండలంలో 31 గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి 11393 దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తులను ఎంపీడీవో, తహసీల్ కార్యాలయాల్లో ఆపరేటర్లు, సిబ్బంది ఆన్‌లైన్ చేసే పనిలో నిమగ్నమయ్యారు.

**కాసిపేటలో..**

కాసిపేట, జనవరి 7 : మండలంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తుల వివరాలను అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో, తహసీల్ కార్యాలయంలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేసి వివరాల నమోదును ఆన్‌లైన్‌లో చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను ఎంపీడీవో ఎంఏ అలీం పర్యవేక్షించారు. ఎంపీవో నాగరాజు, అధికారులున్నారు.

## పత్తి మార్కెట్‌లో దోపిడీని అరికట్టాలి

బెల్లంపల్లి, జనవరి 7: పత్తి మార్కెట్‌లలో దోపిడీని అరికట్టాలని తెలంగాణ రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు సంకే రవి అధ్యక్షతన ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. పత్తి మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 12 వేలు చెల్లించాలని పేర్కొన్నారు. క్వింటాల్ రూ.6,650 తగ్గించి మధ్య దళారులు లాభాలు గడిస్తున్నారని ఆరోపించారు. నాణ్యతా ప్రమాణాల పేరుతో రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. మద్దతు ధర చెల్లించని పక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి నాయకులు సింగటి రవి, ఇందూరి తిరుపతి, రైతు సంఘం జిల్లా నాయకులు దుర్గం భూమయ్య, దుర్గం బాపురాజు పాల్గొన్నారు.

## 'మా ఊరు' సేవా సంఘం అందరికీ ఆదర్శం

దుప్పట్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు

మందమర్రి, జనవరి 7: మా ఊరు సేవా స్వచ్ఛంద సేవా సంఘం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నదని మందమర్రి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామంలో మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 25 మంది పేదలకు దుప్పట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఉపాధ్యాయుడు ఎండీ ఇబ్రహీంను మున్సిపల్ కమిషనర్ రాజు అభినందించారు. తమ సంఘం ఆధ్వర్యంలో పేదలకు ప్రతి నెలా సహాయం అందిస్తున్నట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఇబ్రహీం, పెద్ది రాజన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘం నాయకుడు, కవి, రచయిత శ్రీమాన్ నారాయణరావు, కలకుంట్ల జగన్ మోహన్ రావు, సంఘం సభ్యులు పెద్ద లక్ష్మణ్, ఎండీ.ముజాహిద్, పాల మాకుల భీమసేన్, పల్లె మహేందర్, దేవేందర్, మేసినేని మల్లేశ్, పెద్ది భార్గవ్, రేగుళ్ల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

**రొట్టపల్లిలో..**

కాసిపేట, జనవరి 7 : కాసిపేట మండలంలోని రొట్టపల్లి గ్రామ పంచాయతీలోని కొత్త తిర్మలాపూర్, చౌడుగూడ, భగవతిగూడ, కొత్తగూడ, చిక్రంగూడ ఆదివాసీ గిరిజన గ్రామాల్లో పేద కుటుంబాలకు మంచిర్యాలకు చెందిన రఘు, తన మిత్ర బృందంతో కలిసి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం హన్మంతు, ఆడె శేఖర్, చిక్రం రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## అల్పాహారం పంపిణీ

బెల్లంపల్లి, జనవరి 7: తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అల్పాహారం అందించారు. పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు, నిరుపేదలు 300 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రత్నం రాజన్న, రంగ రామన్న, కంటెవాడ నగేశ్‌కుమార్, గెల్లి జయరాం యాదవ్, గంట శ్రీనివాస్, కందుల సత్తయ్య, నాగుల లింగయ్య, లింగాల రాజేశ్, వెంకటస్వామి, రామ్మోహన్, గురుస్వామి, వెంకటస్వామి, కజ్జెం రమేశ్, కీర్తి మల్లేశ్, శంకర్‌గౌడ్, కనకయ్య గౌడ్, సత్యనారాయణ, లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

## 'అమ్మ ఒడి' ఆధ్వర్యంలో అన్నదానం

బెల్లంపల్లి, జనవరి 7: అమ్మ ఒడి ఎన్జీవో అన్నదాత ప్రాజెక్ట్, టెక్నో డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం రూరల్ బస్టాండ్ వద్ద ఓ దాత సహకారంతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు అజ్మీరా మోహన్, జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నోడ్యాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హన్మాండ్ల మధుకర్, సభ్యులు హన్మాండ్ల సువర్ణ, బియ్యాల ఉపేందర్, రంగ సురేశ్, గన్నేరువరం తిరుమలాచారి, లెంకల శ్రావణ్‌కుమార్, యూసుఫ్, చెందుపట్ల లింగమూర్తి పాల్గొన్నారు.

## మాలమహానాడు జాతీయ కార్యదర్శిగా యాదగిరి

బెల్లంపల్లి, జనవరి 7: మాలమహానాడు జాతీయ కార్యదర్శిగా బెల్లంపల్లికి చెందిన కాసర్ల యాదగిరి నియామకమయ్యారు. హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన మాలమహానాడు జాతీయ సమావేశంలో ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షుడు ముత్తమాల పుల్లయ్య, రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్, ఉపాధ్యక్షుడు సోగాల కిష్టయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు ఎరుకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సోగాల కిష్టయ్య

హాజీపూర్, జనవరి 7 : మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా హాజీపూర్‌కు చెందిన సోగాల కిష్టయ్య నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని మల్కాజిగిరి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించి మాల మహానాడు జాతీయ సమావేశం నిర్వహించారు. ఈ మేరకు సమావేశంలో జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి చేతుల మీదుగా సోగాల కిష్టయ్యను ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ నియామకపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్, జాతీయ ఉపాధ్యక్షుడు ముత్తమాల పుల్లయ్య, జాతీయ కార్యదర్శి కాసర్ల యాదగిరి, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు ఎరుకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సింగరేణి

### రిటైర్డ్ కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి

- రాష్ట్ర మంత్రి నాగేశ్వర్‌రావుకు వినతి

మంత్రికి వినతి పత్రం ఇస్తున్న సింగరేణి రిటైర్డ్ కార్మిక సంఘం నాయకులు

శ్రీరాంపూర్, జనవరి 7 : సింగరేణి రిటైర్డ్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ